> అతను మాత్రం దీన్ని అసలు పట్టించుకున్నట్లే లేదు. ఆమె మాత్రం కూర్చున్న చోటునుంచి లేవలేకపోతోంది. ఈ షాక్ నుంచి తేరుకోలేకపోతూంది.

# స్టేటస్ సింబల్స్



## శ్రీధర

బంజారాహిల్స్‌లో—

ఆ భవనం అక్షరాలా దేదీప్యమానంగా వెలిగిపోతోంది. రంగు రంగుల దీపాలతో, వింత వింత కాంతులతో, వింత వింత కాంతలతో.

సిరిసంపదలను ఆసాంతం సొంతం చేసుకున్నవాళ్ళు. కుబేరుడికి బాగా కావల్సినవాళ్ళు. నోట్ల కట్టల్ని మెట్లుగా చేసుకుని పైకి వచ్చినవాళ్ళూ అక్కడ చేరారు. ఆడంబరాలను ప్రదర్శించడంలో పోటీలు పడుతున్నారు. సూట్లు, సెంట్లు, పట్టుచీరలు, పరిమళాలు అందంగా, నయనానందంగా తిరుగుతున్నాయి.

అధునాతనంగా ముస్తాబుచేసుకుని ఛాతీ విరుచుకు నిలబడ్డ భవనంముందు ఉన్న సువిశాలమైన లాన్‌లో—

సెగలు పొగలు కక్కుతున్న శాకాహార మాంసాహార డిషెస్ మొత్తం సలభై ఆరు రకాలు వరసగా ఉన్నాయి. ఎవరికేది కావాలో దాన్ని వడ్డించుకుని ఎవరితో ఎవరికేం అవసరం ఉండే వాళ్ళ పక్కన



...రి. చిరునవ్వులు చిలకరిస్తూ, పలకరిస్తూ తేనిపోని ఆప్యాయతలు కలబోసుకుంటున్నారు.

మగవాళ్ళంతా హాట్‌డ్రింక్స్ వైపు చేరారు. కొందరు కూల్‌డ్రింక్స్ పట్టుకుంటే, ఇంకొందరు కాఫీ, టీలే కావాలంటున్నారు. ఎవరికేది కావాలన్నా రెడీ రెడీ, పండ్లూ ఫలాలతో సహా!

సిరిగలవారంతా ఒకచోట చేరితే, చూడడానికెలాగూ రెండు కళ్ళు చాలవుగానీ, ఇంతకీ అంత గొప్పవాళ్ళంతా అక్కడేం మాట్లాడుకుంటున్నారో విందామని ఉండటం సహజమేకదా మరి. మచ్చుకు ఒకరిద్దరి ముచ్చటలువింటే——

"ఈచీర ఎక్కడ కొన్నారు?"

"మొన్న కంచి వెళ్ళినప్పుడు కొన్నాం. ఆరువేలు అయింది. ఇక్కడయితే ఇంకో వెయ్యి ఎక్కువే ఉంటుంది. మాచింగ్ పీస్‌కోసం చాలా తిరిగాం. చివరకు బొంబాయిలో పట్టాం. బ్రాసరీ మొన్ననూ సిస్టర్ అమెరికానుంచి తెచ్చింది. నూట ఎనభై రూపాయలట...."

ఈ ఆడాళ్ల సంభాషణమీద మగాళ్ళ కామెంట్స్.

"బ్రాకు అంత ఖరీదు ఎందుకయ్యా. అందులో ఏమీ లేనప్పుడు?"

"లోపల ఏమీ లేదు కాబట్టేనయ్యా, పైదానికి అంత ఖరీదు పెట్టికొనడం"

ఇంకోచోట పాట్‌లోనుంచి డికాక్షన్, పాలు, కలుపుకుంటున్న మిసెస్ రమేష్‌తో సత్యప్రకాష్ అంటున్నాడు, కాఫీ తాగుతూ

"నాకొంచెం పాలు ఇవ్వరా?"

"మీరింకా ఇది తాగడం దగ్గరేఉన్నారా?" అందామె నవ్వుతూ ఓ విసురు విసిరి.

"అవన్నీ రోజూ తాగేవే. కానీ మీలాంటి వాళ్ళ దగ్గర పాలుతాగే అదృష్టంఇలాంటప్పుడే కదా వచ్చేది...."—అతని రిటార్ట్.

ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా సొసైటీలో ముఖ్యంగా అప్పర్‌క్లాస్‌లో పెర్మిసివ్‌నెస్ నానాటికీ ఎక్కువై పోతోంది. దీన్ని ఎవరూ ఆపలేరుకూడా. మనిషికి,అవసరాలకు మించిన డబ్బు ఎప్పుడైతే వస్తుందో అప్పుడే మనసుకు వెర్రి వెర్రి ఆలోచనలూ వస్తాయి–అని ఎంత సరి పెట్టుకుందామన్నా, కావేరి అక్కడ ఇమడలేకపోతోంది. క్రూడ్‌జోక్స్,చౌకబారు బుద్ధులూ ఆమెను ఉక్కిరి బిక్కిరిచేసి ఊపిరాడనివ్వలేదు.

జేమ్స్‌కోసం చూసింది. ఎక్కడా కనిపించలేదు. అతనికోసం కళ్ళతోనే వెతుకుతూ గేటు బయటకు వచ్చింది. అక్కడ ఒకామె తమ కాంటెస్సా కారును ఇంకొకామెకు చూపిస్తోంది. ఇంకొంచెం ఇవతలికి వస్తే కారు వెనుక సీట్లో ఎవరో ఎవర్నో ముద్దు పెట్టుకుంటున్నాడు. అంత తొందర పడుతున్నాడూ అంటే ఆమె ఖచ్చితంగా పరాయివాడి పెళ్ళామే అయివుంటుంది. అనుమానం లేదు.

కార్లబారులు దాటుకుని వచ్చాక జేమ్స్ కనిపించాడు. దూరంగా ఒంటరిగా నిలబడి.

"ఇక్కడున్నావేం?" అడిగింది కావేరి.

"ఊరికేనే. చల్లగాలికి...." నవ్వాడు జేమ్స్." నువ్వు ఇంకొంచెం సేపు స్పెండ్ చేసిరా. నాకిక్కడే హాయిగా ఉంది"

"వద్దు. వెళ్ళిపోదాం పద."

"చెప్పేసి వచ్చావా?"

"ఊఁ"

"సరేపద."

ఇద్దరూ నడుస్తున్నారు. ఆరోడ్డుదాటి వచ్చేశారు.

పొడువాటి రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. ఇద్దరూ పక్కపక్కనే అనుకుని నడుస్తున్నా. నిజానికి చాలా దూరంగా ఉన్నట్లు ఫీలవుతున్నారు. ఆమె అతన్ని వదాన అడగాలని ఉంది. అడిగితే ఏం వినాల్సి వస్తుందోనని భయంగానూ ఉంది. అందుకే అడగటానికి తటపటాయిస్తోంది.

అతని పరిస్థితీ అలాగే ఉంది. కావేరిని ఏదో అడగాలని ఉన్నా, వచ్చే సమాధానం వింటే బాధ పడాల్సి వస్తుందనే ఊరుకుంటున్నాడు.

"ఎలావుంది ఫంక్షన్?" చివరికి ఆమే అడిగింది.

"బానే ఉంది" నవ్వాడు జేమ్స్.

ఇద్దరూ నడుస్తున్నారు మరీ దగ్గరిగా.

## రచయిత పరిచయం



నమస్కారమండీ. నా పేరు శ్రీధర. నేనేమో సెక్రటేరియట్‌లో పని చేస్తున్నాను. నాకూడా మీకు లాగనే మంచి సాహిత్యమన్నా సంగీతమన్నా ఇష్టం. ఇంకా.... ఇంకా నా గురించి చెప్పుకోవటానికేం కనిపించటం లేదు. అయినా నే చెప్పుకోవటం ఎందుకు? ఏమన్నా ఉంటే మీరు ఎలాగూ చెప్పుకుంటారు గదా. మంచో, చెడో అంచేత అదేదో మీకే వదిలేసి. నా మటుకు నేను శలవు తీసుకోవటం ఉత్తమంలా ఉంది. ఇంకోసారి తీరిగ్గా కలుస్తాను. ఉంటాను మరి.

—శ్రీధర

వడుస్తున్నందువల్ల ఒకరికొకరు తగిలి వర్ధుకుని ముందుకు అడుగులు వేస్తున్నారు

"ఇంకా ఏమిటి విశేషాలు?" కావేరియే అడుగుతోంది.

"ఏముంది? నథింగ్...."

అతను ఎడమచేతిని విదిలించుకున్నాడు అప్పుడు మళ్ళీ గుర్తొచ్చింది వాచీసంగతి.

"టైం ఎంతయిందో?" అడిగింది కావేరి.

"పది అవుతుందేమో?"

"నీవాచీ ఎలా పోయింది?"

"చెప్పానుగా చెమటపడితే తీసి ఆఫీసులో టేబులుమీద పెట్టాను. తర్వాత చూసుకుంటే లేదు. ఎవడో కొట్టేసి వుంటాడు...." అన్నాడు జేమ్స్.

పొద్దునకూడా ఇలాగే చెప్పాడు. కానీ కావేరికి నమ్మబుద్ధి కావడం లేదు. జేమ్స్ ఏ విషయంలోనూ అంత అజాగ్రత్తగా ఉండడు. ఏదో దాస్తున్నాడని తెలుస్తూనే ఉంది.

"ఇంకా ఏమిటి కబుర్లు?" అడిగింది కావేరి.

"ఏముంది? నథింగ్ పర్టిక్యులర్...."

"లోపల అంతసందడిగా ఉంటేనువ్వు బయటికొచ్చి నిలబడ్డావేం?"

"బయట చల్లగాలి హాయిగా ఉంది."

"అంతేనా?" ఆరాతీస్తూ అడిగింది.

"అంతకన్నా ఇంకేముంటుంది? నథింగ్ బట్ దట్...."

నిజంగానే చల్లనిగాలి, పల్చని వెన్నెల తెర చాలా ఆహ్లాదంగానే ఉంది. కానీ ఇదొక్కటే కాదు. అతను బయటకు రావడానికి కారణం ఏమిటో చెప్పటం లేదు. దాస్తున్నాడు.

ఇంకొంచెం దూరం నడిచారు. ఈ మలుపు తిరిగితే పంజాగుట్ట. కావేరి మళ్ళీ జేమ్స్‌కు అడ్డం వచ్చింది. ఇద్దరూ ఢీకొన్నారు. కొంచెంగా ఎడం అయినారు. చిన్నగా నవ్వుకుని.

"అవునుగాని. పెళ్ళికూతురి తండ్రి, అదే హోస్ట్ మీదగ్గరకొచ్చి ఏదో మాట్లాడినట్లున్నాడే?" అని అడిగింది కావేరి.

"ఆ నువ్వు చూశావన్నమాట...."

"ఊఁ ఏమన్నాడు?"

"ఏముంది? మీరెక్కడ పనిచేస్తున్నారు, ఎక్కడ ఉంటున్నారు? మీ నేచరాఫ్ వర్క్

# కవిత



తెలుగువారికి కవిగా తెలిసిన గుంటూరు శేషేంద్రశర్మ కేవలం కవి మాత్రమే కాదు. కథానిక, నాటకం, విమర్శ, వ్యాసం, రచయితల పరిచయం – వంటి వివిధ ప్రక్రియలలో 40కి పైగా పుస్తకాలు రాశారు.

1927 అక్టోబర్ 20వ తేదీన జన్మించిన శేషేంద్రశర్మ గుంటూరు ఎ.సి. కాలేజీనుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీ తీసుకున్నారు. మద్రాసు లా కాలేజీలో లా చదివారు.

ఈయన కవిసేనను స్థాపించి ఒక ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారుకూడా. మన ప్రాచీన కవితా రీతులనేకాక గ్రీక్, రోమన్, పాశ్చాత్య దేశాల కవితా రీతులను విమర్శనాత్మకంగా అధ్యయనం చేశారు శేషేంద్రశర్మ. ప్రాచీన–ఆధునిక సాహిత్యాలను కూలంకషంగా ఆకళింపు చేసుకున్న గుంటూరు శేషేంద్రశర్మ–విదేశాలలో కూడా కవిగా ప్రసిద్ధులు.

## దేశం నా దేహం



తెలిస్తో తెలీకో మా ప్రజలు చేసే యుద్ధాలు
ధాన్యం కోసమే
వాళ్ళంతా ఇది హానం వైపు ప్రయాణిస్తున్నారు
వాళ్ళ అడుగుల్లో వసంతాలు మొలుస్తాయి
వాళ్ళ పిడికిళ్ళలో సూర్యోదయాలు పురుతాయి
ఓ దేశమా; నీవు నాకు తెలీకున్నా
నీ రక్తం
నా దేహంలో ప్రవహిస్తోంది.

చంపి, కొండల్లో పారేసిన వాడి శరీరం
రాగం కోసం బిగించిన ఫిడేలులా పడి ఉంది
వాడి నోరు పాడిన పాటలు
ప్రవహించే నదులు ఆగి ఆలకించేవి
చావులేని వాణ్ని చంపిన మూర్ఖులకు
తెలీదు ఏమృత్తిక
పువ్వును మనిషికి కానుకగా
ఇచ్చిందో అది వాడి నిర్మాణంలో
ఉందని?



ఆకాశం విసిరే పిడుగులకు అడ్డం లేదు
నా వాక్యాలకు కాపలా లేదు.
ఆరే! అవి జూ నుంచి తప్పించుకున్న
సింహాలు
మనుష్యుల మీదికి దూకే ఓనామాలు.

ఏమిటి అని అడిగాడు....

"ఇంకా ఏమన్నాడు?" ఆమె ఆసక్తి కనబడుతోందా అడగడంలోనే.

"ఇంకా ఏముంది అనటానికి.నథింగ్ స్పెషల్...." అతని నిర్లిప్తత కనబడుతోందా చెప్పడంలోనే.ఏదో ఉంది. సరిగ్గా చెప్పడం లేదు అనుకున్నదామె.

పంజాగుట్ట సెంటర్లోకి వచ్చారు. రోడ్డు దాటారు. ముందుకు వెళుతూ, ఆగి జేమ్స్ అన్నాడు.

"టీ తాగుదామా?"

"నీ ఇష్టం...."

ఇద్దరూ కాకా హోటల్లో కూర్చున్నారు.

ఇలాంటి హోటల్లో కూర్చుని టీ తాగడం ఆమెకు లైఫ్‌లో ఇదే మొదటిసారి. అయితే ఇవాళతగిలిన అనేక షాక్స్ ముందు, ఇది నథింగ్....

టీ తాగుతూ అడిగింది.

"నువ్వు అక్కడేం తినలేదా?"

"తిన్నాను"

"ఏం తిన్నావు?"

"ఏమో. పేర్లు గుర్తులేదు...."

"ఎప్పుడు తిన్నావు? నేచూడలేదే...."

"అప్పుడు నువ్వు పెళ్ళికూతురి తల్లితో మాట్లాడుతున్నావు" అన్నాడు జేమ్స్.

ఆ మాట అనగానే కావేరి ముహం నల్లగా మాడిపోయింది. మునిపంటితో పెదవిని కొరుక్కుంది. పేదవానికోపం పెదవికి చేటు అన్న సామెత కూడా గుర్తొచ్చింది.

ఇద్దరూ మళ్ళా నడుస్తున్నారు. నిజానికి ఈ పెళ్ళి రిసెప్షన్‌కు రావడం జేమ్స్‌కు ఇష్టం లేదు. తనే బలవంతం చేసి పిల్చుకుపోయింది.

అసలు వారం రోజుల కిందట ఈ పెళ్ళికూతురు అకస్మాత్తుగా రోడ్డుమీద కనిపించింది. చాలా ఏళ్ళతర్వాత చూసినా గుర్తుపట్టి కారుఆపి, తనే పలకరించి, శుభలేఖ ఇచ్చి తప్పకుండా రావాలని మరీ మరీ చెప్పింది.


అందుచేత అది అంత ఇదిగా చెప్పినప్పుడు వెళ్ళకపోతే బావుండదని జేమ్స్‌ను ఒప్పించింది. వొట్టి చేతులతో పోతేఅసలు బావుండదని జేమ్స్ నూటయాభై రూపాయలు పెట్టి గిఫ్ట్ పట్టుకొచ్చాడు. నెల చివర్లో డబ్బు ఎక్కడిదంటే ఫ్రెండ్ దగ్గర అప్పు తెచ్చానన్నాడు. అంత గొప్ప ఫ్రెండ్ ఎవరంటే నవ్వేశాడు.

వెళ్ళకుండా ఉంటేనే బావుండేది.అప్పు చేయాల్సిన పని ఉండేదికాదు. ఏనెలకానెల ఏదో ఒక పైఖర్చు వచ్చి పడుతోంది. రోజు రోజుకీ రుణం పెరుగుతోంది అంటే—

"రుణం ఉన్నంతవరకే నాకు నువ్వు నీకు నేనూ....రుణం తీరితే ఎవరికి ఎవరమో...."అన్నాడు జేమ్స్ పైగా.

రాజ్‌భవన్ రోడ్డులో వీళ్ళద్దరే వెళుతున్నారు. ఈ రోడ్డువెంట ఇలా ఒద్దికగా ఇద్దరూ నడిచి వెళ్ళటం వాళ్ళకు మామూలే, రోజూ అలవాటే. కానీ ఇవాళే ఎందుకో అడుగులు కదలటం లేదు. మహా నీరసంగా, నిరుత్సాహంగా ఉంది.

ఇంటి ముందు కొచ్చాక అతను తాళం తీసి లైటువేశాడు. ఖుర్చీలు బయటకు





కుర్రకారు, పుకారు, షికారు ఇలా అనేక కార్లలాగానే ఇప్పుడు ఒక పిల్లకారును జర్మనీవాళ్ళు తయారుచేశారు. పిల్లకారంటే అమ్మాయిలకోసం చేసిన కారని కాదు. పిల్లలకోసం!

ఇది కారే అయినా చూడ్డానికి చిన్న వ్యానులా ఉంటుంది.మినీ వ్యానన్నమాట. ఈ కారును అయిదేళ్ళ పిల్లలుకూడా నడుపగలరు. కారులోపల అన్ని సదుపాయాలూ ఉంటాయి. చదువుకోవచ్చు. నిద్రపోవచ్చు. డ్రైనింగ్ టేబుల్‌మీద భోంచేయవచ్చు. అయితే ఈ కారు ఖరీదు మాత్రం ఎంతో లేదు లక్ష రూపాయలే! మన మారుతీ కారుకంటే కాస్త ఎక్కువ.

లాక్కొని ఆరు బయట కూర్చున్నారు. కావేరి వెనక్కి వాలి కాసేపు మౌనంగా ఉండిపోయింది.

"ఇవాళ నా జీవితంలో మరువరాని రోజు" అంది ఉన్నట్లుండి.

"నా జీవితంలోకూడా...." అన్నాడు జేమ్స్.

"ఎందుకని?".

"అంత గొప్ప వాళ్ళింట్లో పెళ్ళికి మనకు పిలుపురావటమే గొప్ప. మనం వెళ్ళటం అంతకన్నా గొప్ప....ధనవంతుడు బీదవాడ్ని గొంగళి పురుగును చూసినట్లు చూసే రోజులు కదా ఇవి...." అన్నాడు జేమ్స్.

"ఇవాళ నన్ను అక్కడ గొంగళిపురుగు కన్నా ఇంకా హీనంగా చూశారు. ఆపెళ్ళి కూతురు తల్లి—దట్ బ్లడీ బాస్టర్డ్—ఏమందో తెల్సా? నేను తినబోయే సమయానికి నా దగ్గరికొచ్చి. నీకూ తొందరేనా, ముందరా ఎళ్ళేలు కడిగి పట్రా—అంది...." కావేరి ఏడుస్తోంది.

"పొరపాటు పడింటేమో?...." అని సర్దిచెప్పబోయినాడు జేమ్స్.

"దాని కూతురూ, నేనూ కొన్నేళ్ళు కల్సి చదువుకున్నాం. కొన్నివందలసార్లు నా ఇంటికి అది వచ్చింది. దాని ఇంటికి నేను వెళ్లాను.... మా అమ్మాయి చొట్టి మొద్దు. నువ్వు కొంచెం దానికి చదువు చెబుతూ ఉండు — అంటూ ఎన్నోసార్లు ప్రాధేయపడిందీ బ్లడీ బిచ్.... ఇవాళంటే ఇలా మిడిసిపడుతోందిగానీ. ఈ డబ్బు అంతా ఎలా సంపాదించారో ఎవరికీ తెలీదనుకుంటోందా? ఒకనాడు వీళ్ళు పీకలోతు దరిద్రంలో మునిగి తేలినవాళ్లే దాని కూతురు నా బట్టలు కట్టుకుని, నా పుస్తకాలతో చదువుకున్న రోజులున్నాయి. మనిషికి విశ్వాసం లేక పొయ్యాక ఇంక ఏం ఉండి మాత్రం ఏం లాభం? నడమంత్రపు సిరి. నరంమీది పుండూ— పట్ట శక్యంకాదు. మళ్ళా మట్టిగరిచే రోజు లొస్తయి. పేదవాళ్ళ శాపాలకు సామ్రాజ్యాలే కూలిపోయినయి. ఇదెంత. దీని ఐశ్వర్యమెంత?...."

"ఊరుకో కావేరీ...."

"ఎలా ఊరుకుంటాను? నా గుండెలు మండిపోతున్నాయి. ఇంటికిపిల్చి అందరి ముందూ అంత ఘోరంగా అవమానిస్తుందా?"

"నువ్వు అదే అవమానం అనుకుంటే. నేనేమనుకోవాలి?"

"నీకేం జరిగింది. చెప్పూ?...."

"ఏం లేదులే. నథింగ్...."

అక్కడ్నించి ఏమో పట్టుకొద్దామన్న ఉద్దేశ్యంతో వెళ్ళలేదు. నాకంత ఖర్మపట్టదు. గొప్పవాళ్లింటికి వెళ్ళినందుకు, చూశావా నాకెంత గొప్ప గుర్తింపు లభించిందో?"

"నన్ను క్షమించు జేమ్స్. నిన్ను బాధ పెట్టాను...."

> లక్ష్యాన్ని మరచి పోకపోవడం విజయానికి కీలకం.
> బ్రహ్మాండమైన తప్పులు ఎన్నో చేశాక గానీ ఎవరూ
> ఎప్పుడూ గొప్ప వారు కాలేదు. —గ్లాడ్ స్టన్

"మనిద్దరి మధ్యా దాపరికాలేమిటి? చెప్పు...."

"వెళ్ళినప్పటినుంచీ అంతా నా వంక చాలా అనుమానంగా చూశారు. వాళ్ళల్లో వాళ్ళు చెవులు కొరుక్కున్నారు. పెదవులు విరుచుకున్నారు. భుజాలు ఎగరేసుకున్నారు. చివరకు అసలాయన చెవిలో వేశారు. ఆయన తిన్నగా నా దగ్గరకొచ్చి. "నీ పేరేమిటి. ఊరేమిటి? ఎక్కడ పనిచేస్తావు? ఎవరి తాలూకు, ఎవరు పిల్చారు నిన్ను" అంటూ యక్ష ప్రశ్నలన్నీ వేశాడు. నాకు తల కొట్టేసినట్టు అనిపించినా ఆయనకు నా పేరు చెప్పి. నీ పేరు చెప్పి. పెళ్లి కూతురి పేరుచెప్పి. ఎన్ని చెప్పినా. ఆయనకు ఏ మాత్రం నమ్మకం కుదర్లేదు. చివరకు నా మొహానే అనేశాడు. "ఇలాంటి సమయంలోనే ఎవరి ధ్యాసలో వాళ్ళు ఉంటాం గదా. దొంగవెధవలు దర్జాగా లోపలికొచ్చి అందినంతవరకు పట్టుకు పోతారు—"అన్నాడు నా పక్కనున్న ఆయనతో. దొంగవెధవనని చక్కని బిరుదు ప్రదానం చేశాడు. నిజానికి నా చేతికున్న వాచీ తెగనమ్మి వాళ్ళకు పట్టుకెళ్లామగానీ

"ఇందులోని తప్పేముంది?....ఇంతకీ ఇవాళ మనం నేర్చుకున్న గొప్ప నీతి వాక్యం ఒకటి చెప్పు...."

"వాళ్ళపిండాకూడు. వాళ్ళకు నీతులు కూడాను—అడ్డమైన గడ్డికరిచి డబ్బు సంపాదించటమే...."

"అంతేకాదు. వాళ్ళ గొప్పదనంచూపుకోవటానికి మనల్నిపిలుస్తారు. తాహతులు తెలియకుండా పిల్చిన చోటికల్లా పరుగులు తీయకూడదు. ఎవరెక్కడుండాలో అక్కడే ఉండాలి. కదా?...."అని అడిగాడు జేమ్స్.

కావేరి మరి మాట్లాడలేదు. చప్పుడు లేకుండా బాధ ఆమె చెంపలమీదనుంచి జారి. నేలమీదపడి ఇంకిపోయింది. కానీ ఈ ఘోర పరాభవం మాత్రం ఆమె ఎప్పటికీ మర్చిపోలేదు.

అతనుమాత్రం. దీన్ని అసలు పట్టించుకున్నట్లే లేదు. లేచి కాసెట్ మార్చి పాటలు పెట్టాడు. మనసు మార్చి ఆమెను మళ్ళీ మాటల్లో పెట్టాడు. కానీ—

ఆమె కూర్చున్న చోటునుంచి లేవలేక పోతోంది. ఈ షాక్‌నుంచి తేరుకోలేక పోతోంది. ఇలా అయితే కష్టమే మరి●

